ట్రైనెట్ న్యూస్
నిజం • బాధ్యత • నిబద్ధత
తెలుగు దిన పత్రిక
https://trinetnews.com/
తాజా తెలుగు వార్తలు
ప్రతి 3 గంటలకు
98497 67747
9494184136
4 PM TO 7 PM
సంపుటి: 01 / సంచిక:25 / పేజీలు :02 / వేల:2/రూ / ఎడిటర్: వెంకటేశ్వర్లు రాపోలు / గురువారం, సెప్టెంబర్ 10,2026

# దుష్ప్రచారాలు నమ్మొద్దు

## : గణేశ్ నిమజ్జనాలపై హైడ్రా చీఫ్ రంగనాథ్

గణేశ్ విగ్రహాల నిమజ్జనానికి హైడ్రా వ్యతిరేకం కాదన్న రంగనాథ్

సున్నితమైన చెరువుల వద్ద మాత్రమే ఆంక్షలు అమలులో ఉన్నాయని వెల్లడి

అన్ని చెరువులు, జలాశయాల్లో నిమజ్జనాలు యథావిధిగా సాగుతాయని స్పష్టీకరణ

ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు10



హైదరాబాద్ మహానగరంలో వినాయక నిమజ్జనం ఏర్పాట్లపై సోషల్ మీడియాలో వస్తున్న ఊహాగానాలు, వ్యతిరేక ప్రచారాలపై హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ స్పందించారు. చెరువుల్లో గణేశ్ విగ్రహాల నిమజ్జనానికి హైడ్రా ఎప్పుడూ వ్యతిరేకం కాదని, తాము పునరుద్ధరణ పనులు చేపడుతున్న చెరువుల వద్ద నిమజ్జనాలకు ఎలాంటి ఆంక్షలు విధించలేదని ఆయన ఫుల్ క్లారిటీ ఇచ్చారు. అసత్య ప్రచారాలను ప్రజలు, ఉత్సవ నిర్వాహకులు నమ్మవద్దని విజ్ఞప్తి చేశారు.కేంద్ర ప్రభుత్వం ప్రత్యేకంగా నోటిఫై చేసిన నాలుగైదు సున్నితమైన చెరువుల వద్ద మాత్రమే ఆంక్షలు అమలులో ఉన్నాయని తెలిపారు. దేశంలోనే ప్రప్రథమంగా బయో డైవర్సిటీగా గుర్తించిన అమీన్‌పూర్ చెరువు, నేచురల్ వెట్‌ల్యాండ్‌గా రక్షణ పొందిన కాప్రా చెరువులు ఇందులో ఉన్నాయని గుర్తుచేశారు. కాప్రా చెరువులో ప్రస్తుతం నీరు లేనందున అక్కడ ఎవరూ సమస్యలు సృష్టించవద్దని కోరారు.

02

# ఉద్యోగుల పక్షాన ఉంటానని సీఎం హామీ



- ఉద్యోగులకు గుడ్‌న్యూస్.. డీఏలపై సీఎం రేవంత్ కీలక హామీ
- ఉద్యోగుల సమస్యలపై సీఎం రేవంత్‌రెడ్డితో జేఏసీ చర్చలు
- ఆరు డీఏలు త్వరలో ప్రకటిస్తామని సీఎం హామీ
- పీఆర్‌సీ నివేదికను వెంటనే అందేలా చర్యలు
- ఉద్యోగుల ఆర్థిక ఇబ్బందులను తెలియజేసిన నేతలు

...మిగతా 2లో...

# స్పీకర్‌ను ఎమ్మెల్సీ తాతా మధు తిట్టలేదనే పోలీస్ రిపోర్ట్ చెబుతోంది : ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్

ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు10



ప్రతిభా పాటవాల మీద స్పీకర్ పదవిలో ఉన్న గడ్డం ప్రసాద్ కుమార్‌ను దళితుడు, దళితుడు అని పదే పదే చెప్పి ఆ స్పీకర్‌ను ఘోరంగా అవమానించారు. అది తెలంగాణ ప్రజలంతా కూడా చూస్తూనే ఉన్నారు. ఈ అవమానం భరించలేక ఆయన ఏడ్చారని బీఆర్ఎస్ జనరల్ సెక్రటరీ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అన్నారు.తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ గౌరవ స్పీకర్ నేను నా ప్రతిబా పాటవాల మీద ఊళ్లలో ఉండే భూస్వామ్య శక్తులకు వ్యతిరేకంగా పోరాడి ఎమ్మెల్యేగా ఎన్నికై, గతంలో మంత్రిగా పనిచేసి స్పీకర్ పదవిలోకి వస్తే నన్ను దళితుడు దళితుడు అని కుల్లబొడుస్తూ మానసికంగా హింసిస్తున్నారని గడ్డం ప్రసాద్ కుమార్ ఏడ్చారన్నారు. ఆ స్పీకర్ మాతృమూర్తిని ఎవరూ ఏం అనలేదు. దివంగత స్పీకర్ సతీమణి గురించి ఎవరూ మాట్లాడలేదు.. కానీ సీతక్క మళ్లీ మళ్లీ వారి దివంగత సతీమణి గురించి, వారి మాతృమూర్తి గురించి మాట్లాడి స్పీకర్‌ను ఇబ్బంది పెట్టారు.మా శాసనమండలి సభ్యుడు (ఎమ్మెల్సీ తాతా మధు) నా చెల్లెళ్లను, అక్కలను సభ ఎదురుగా అంటే రోడ్డుమీద హింసిస్తుంటే నేను కోపంతో ఒక మాట అన్నాను. నేను స్పీకర్‌ను ఏం అనలేదని చాలా క్లియర్‌గా చెప్పారు. పోలీసుల రిపోర్ట్ కూడా అదే చెబుతోంది. స్పీకర్‌ను ఎమ్మెల్సీ తాతా మధు తిట్టలేదనే పోలీస్ రిపోర్ట్ చెబుతోంది. ఆ పోలీసులు రేవంత్ రెడ్డి దగ్గరే పనిచేస్తున్నారు. అందుకే కదా గౌరవ న్యాయమూర్తి వారిని అరెస్ట్ చేయకుండా బెయిల్ మీద విడుదల చేశారన్నారు.

# ఇందిరమ్మ ఇల్లుకు రూ.5 లక్షలు సరిపోవు..

## కాంగ్రెస్ ఎమ్మెల్యే కోమటి రెడ్డి రాజగోపాల్ రెడ్డి



ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు10

పేదలకు ఇస్తున్న ఇందిరమ్మ ఇండ్లకు కాంగ్రెస్ సర్కార్ ఇస్తున్న రూ.5 లక్షలు సరిపోవని ఆ పార్టీ ఎమ్మెల్యే కోమటి రెడ్డి రాజగోపాల్ రెడ్డి స్వయంగా స్పష్టం చేశారు. శాసనసభలో ఈ విషయమై కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ.. ఇల్లు నిర్మాణ ఖర్చు రూ.10 లక్షల కంటే తక్కువ ఎక్కడా అయితలేదు.. ఇప్పుడు నిర్మాణ వ్యయం చాలా పెరిగింది.. రాష్ట్రవ్యాప్తంగా నిర్మాణ కార్మికుల సమస్య ఏర్పడ్డది. తక్కువలో తక్కువ ఎక్కడైనా సరే మేస్త్రీలు, లేబర్ చార్జీలకే రూ.3-4 లక్షలు తీసుకుంటున్నారు.. అంతకంటే తక్కువ ఎవరూ అడుగుతలేరు.. మనం ఇన్ని చదరపు అడుగుల్లో కట్టాలని రూల్స్ పెట్టినం.. కానీ కనస్ట్రక్చర్ మెటీరియల్ ధర కూడా పెరిగిపోయిందన్నారు.సడెన్‌గా ఇల్లు కట్టేసరికి ట్రాక్టర్‌లో ఇసుక తెచ్చుకోవాలన్నా, మెటల్ ధర, లేబర్ ఛార్జీలు పెరిగిపోయాయి. ఈ క్రమంలో రూ.5-7 లక్షల్లో అయ్యేది కాస్తా.. రూ.10-15 లక్షల మధ్యన ఖర్చవుతుంది. ఇది ఎక్కడ చెక్ చేసినా రూ.10 లక్షల కంటే తక్కువ ఎక్కడా అయితలేదన్నారు.చాలా మంది ఇల్లు వచ్చిందని సంతోషంగా ఉన్నారు.

# నీళ్లు ఉండి మోటార్లు నడపడం చాతకాని ముఖ్యమంత్రిని నిన్నే చూస్తున్నా



02

ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు10

రేవంత్ రెడ్డి మార్షల్స్‌తో మమ్మల్ని ఎత్తడం కాదు.. మోటార్లు ఆన్ చేసి రైతులకు నీళ్ల ఎత్తు అని మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు సవాల్ విసిరారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. అదే మహబూబ్ నగర్ జిల్లాలో భీమా ప్రాజెక్టులో 3 మోటార్లు ఉంటే ఒక్క మోటార్ మాత్రమే నడుపుతున్నారు. నికర జలాల కేటాయింపులున్న ప్రాజెక్ట్ భీమా. కానీ ఏ జలాల కేటాయింపులు లేని, బేసిన్ లేని వెలిగొండకి మాత్రం చంద్రబాబు నీళ్లు తీసుకుపోతడు.. బేసిన్లు ఉన్న నికర జలాల కేటాయింపులు ఉన్న అన్ని అనుమతులున్న భీమా మోటార్లు ఎందుకు నడపడం లేదు రేవంత్ రెడ్డి..
ఇదేనా నీకు పాలమూరు మీద ఉన్న ప్రేమ అని హరీశ్ రావు అడిగారు

# సాక్షాత్తు సీఎం సొంత ఊరిలోనే ఈ దుస్థితా?



విద్యుత్ రంగాన్ని కాంగ్రెస్ నిర్లక్ష్యం చేసిందన్న కేటీఆర్

పాతకాలపు కరెంట్ కోతలు పునరావృతమవుతున్నాయని విమర్శ

రేవంత్ సొంత గ్రామంలోనే

రైతులు విద్యుత్ కోతలతో అల్లాడుతున్నారన్న కేటీఆర్

ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు10

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యుత్ రంగాన్ని తీవ్ర నిర్లక్ష్యానికి గురిచేసిందని... కేసీఆర్ హయాంలో లభించిన 24 గంటల నాణ్యమైన ఉచిత విద్యుత్ స్థానంలో మళ్లీ పాతకాలపు కరెంటు కోతలు పునరావృతమవుతున్నాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వగ్రామైన నాగర్‌కర్నూల్ జిల్లా కొండారెడ్డిపల్లికి చెందిన రైతులు తమ కష్టాలను వెళ్లబోసుకుంటున్న వీడియోను సోషల్ మీడియా వేదిక ఎక్స్ లో పంచుకుంటూ ప్రభుత్వంపై వ్యంగ్యాస్త్రాలు సంధించారు."కాంగ్రెస్ ఉంటే కరెంటు ఉండదు.. కాంగ్రెస్ పాలనలో రాష్ట్రానికి వచ్చిన అసలైన మార్పు ఇదేనా?" అని కేటీఆర్ తన పోస్టులో ప్రశ్నించారు. స్వయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రాతినిధ్యం వహించే ఉమ్మడి పాలమూరు జిల్లాలో, ఆయన సొంత గ్రామమైన కొండారెడ్డిపల్లిలోనే రైతులు విద్యుత్ కోతలతో విలవిలలాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సరిపడా వోల్టేజ్, సమయానికి కరెంటు రాకపోవడంతో పొలాలకు నీళ్ల పారక పంటలు ఎండిపోతున్నాయని, విద్యుత్ మోటార్లు కాలిపోతున్నాయని అన్నారు.

# ఫ్లోటింగ్ సోలార్ ప్లాంట్లపై ప్రభుత్వం దృష్టి సారించింది : భట్టి విక్రమార్క



ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు10

రాష్ట్రంలో రెన్యువబుల్ ఎనర్జీ రంగాన్ని బలోపేతం చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామన్న భట్టిఫ్లోటింగ్ సోలార్ ప్లాంట్ల కోసం శ్రీశైలం, సాగర్ తదితర రిజర్వాయర్లను పరిశీలిస్తున్నామని వెల్లడివిద్యుత్ డిమాండ్ 19 వేల మెగావాట్లకు చేరిందన్న డిప్యూటీ సీఎంతెలంగాణలో పునరుత్పాదక శక్తి (రెన్యువబుల్ ఎనర్జీ) రంగాన్ని మరింత బలోపేతం చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం భారీ ప్రణాళికలు సిద్ధం చేస్తోందని, అందులో భాగంగా రిజర్వాయర్లపై 'ఫ్లోటింగ్ సోలార్ పవర్ ప్లాంట్ల' ఏర్పాటుపై ప్రత్యేక దృష్టి సారించిందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క వెల్లడించారు. శాసనసభ సమావేశాల్లో సోలార్ పవర్ ప్రాజెక్టులపై సభ్యులు లేవనెత్తిన ప్రశ్నలకు ఆయన సుదీర్ఘ వివరణ ఇచ్చారు. నీటిపారుదల, విద్యుత్ శాఖలు సంయుక్తంగా నాగార్జునసాగర్, శ్రీశైలం సహా రాష్ట్రంలోని పలు ప్రధాన రిజర్వాయర్లను దీనికోసం సమగ్రంగా పరిశీలిస్తున్నాయని చెప్పారు.ఫ్లోటింగ్ సోలార్ ప్లాంట్ల ఏర్పాటుకు అధిక వ్యయం కావడం ప్రధాన సవాల్‌గా మారిందన్నారు. కేంద్ర ప్రభుత్వ నిబంధనలు/సుంకాల వల్ల ఒక్క మెగావాట్ ప్రాజెక్టుపై దాదాపు రూ. 1.30 కోట్ల మేర అదనపు భారం పడుతోందని, ఈ నిబంధనలను కేంద్రం సడలిస్తే రాష్ట్రానికి సోలార్ విభాగంలో పెట్టుబడులు భారీగా వెల్లువెత్తుతాయని పేర్కొన్నారు.రాష్ట్రంలో పారిశ్రామిక అభివృద్ధి, వ్యవసాయం పెరగడంతో విద్యుత్ డిమాండ్ ఏకంగా 19,000 మెగావాట్లకు చేరిందని తెలిపారు. పేదలు, రైతుల విద్యుత్ సబ్సిడీల కోసం ప్రభుత్వం ఏటా రూ. 19,000 కోట్లకు పైగా ఖర్చు చేస్తోందని వివరించారు.

ట్రైనెట్ న్యూస్
నిజం • బాధ్యత • నిబద్ధత
తెలుగు దిన పత్రిక

గురువారం, సెప్టెంబర్ 10,2026

www.trinetnews.com

మొదటిపేజీ తరువాయి

## ఉద్యోగుల పక్షాన ఉంటానని సీఎంహామీ

ఉద్యోగుల సమస్యల పరిష్కారంపై సీఎం రేవంత్‌రెడ్డి సానుకూలంగా స్పందించారు. ఉద్యోగ సంఘాల జేఏసీ ప్రతినిధులు ప్రభుత్వ ఆహ్వానం మేరకు సీఎంను కలిసి తమ సమస్యలను వివరించారు. క్షేత్రస్థాయిలో ఉద్యోగులు ఎదుర్కొంటున్న ఆర్థిక ఇబ్బందులు, పెరుగుతున్న పని ఒత్తిడిని ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యంగా ఆరు డీఏలు పెండింగ్‌లో ఉండటంతో ఉద్యోగులకు జరుగుతున్న ఆర్థిక నష్టాన్ని వివరించారు.పీఆర్‌సీ కమిటీ నివేదిక ఆలస్యం కావడంతో ఉద్యోగుల్లో నెలకొన్న ఆందోళనను కూడా జేఏసీ నేతలు సీఎం దృష్టికి తీసుకెళ్లారు. ఉద్యోగ సంఘాల నాయకులపై పెరుగుతున్న ఒత్తిడి గురించి కూడా వివరించారు. సమస్యలపై సుదీర్ఘంగా చర్చించిన సీఎం.. తాను ఎప్పుడూ ఉద్యోగుల పక్షానే ఉంటానని హామీ ఇచ్చినట్లు 'తెలంగాణ రెవెన్యూ ఎంప్లాయీస్ సర్వీసెస్ అసోసియేషన్' (టీఆర్‌ఈఎస్‌ఏ) రాష్ట్ర అధ్యక్షుడు కె. గౌతమ్‌కుమార్, ప్రధాన కార్యదర్శి రమణ్ రెడ్డి తెలిపారు.ఆరు డీఏలపై త్వరలోనే ప్రకటన చేస్తామని సీఎం చెప్పినట్లు వారు వెల్లడించారు. పీఆర్‌సీ కమిటీ నివేదిక కూడా వెంటనే తనకు అందేలా అవసరమైన చర్యలు తీసుకుంటానని సీఎం స్పష్టం చేసినట్లు తెలిపారు. ఉద్యోగుల సమస్యలను ఒక్కొక్కటిగా పరిశీలించి పరిష్కరించేలా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చినట్లు పేర్కొన్నారు.సీఎం సానుకూలంగా స్పందించి హామీలు ఇవ్వడంపై టీఆర్‌ఈఎస్‌ఏ రాష్ట్ర నాయకత్వం హర్షం వ్యక్తం చేసింది. ఉద్యోగుల హక్కులు, సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తామని నేతలు తెలిపారు. సీఎంను కలిసిన వారిలో టీఆర్‌ఈఎస్‌ఏ గౌరవాధ్యక్షుడు వంగా రవీందర్‌రెడ్డి ఉన్నారు.

మొదటిపేజీ తరువాయి

## దుష్ప్రచారాలు నమ్మొద్దు

నగరంలోని మిగిలిన అన్ని చెరువులు, జలాశయాల్లో వినాయక నిమజ్జనాలు ఎప్పటిలాగే యథావిధిగా సాగుతాయని స్పష్టం చేశారు. ప్రధాన నీటి వనరులు, చెరువుల పర్యావరణం దెబ్బతినకుండా ఉండేందుకు, భక్తులు, ఉత్సవ కమిటీలకు ఎలాంటి ఇబ్బందులు ఎదురుకాకుండా ఉండేందుకు విస్తృతంగా 'బేబీ పాండ్స్' ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. హైడ్రా సుందరీకరిస్తున్న చెరువుల వద్ద ఎటువంటి నిషేధాలు లేవని, వినాయక చవితి ఉత్సవాలను ప్రశాంతంగా, పర్యావరణ హితంగా నిర్వహించుకునేలా భాగ్యనగర ప్రజలు, ఉత్సవ సమితి ప్రతినిధులు సహకరించాలని కోరారు.

మొదటిపేజీ తరువాయి

## ఇందిరమ్మ ఇల్లుకు రూ.5 లక్షలు సరిపోవు..

కొందరేమో డబ్బుల్లేక స్టార్ట్ చేసుకోలేదు.. బేస్‌మెంట్ కూడా మొదలుపెట్టలేదు. ఇల్లొచ్చింది కదా మీ ఊరిలో 27 ఇండ్లు వస్తే ఏడుగురు స్టార్ట్ చేయలేదంటే.. మా దగ్గర మొదలుపెట్టేందుకు డబ్బుల్లేవ్ సార్ అంటున్నరు. కొందరేమో డబ్బులు సరిపోక మొదలుపెట్టినం సార్ ఎటుకాకుండా అని చెప్పి.. భార్య బంగారం తాకట్టు పెట్టో,, అప్పు తీసుకొచ్చి మేం ఇల్లు కట్టుకున్నం కానీ డబ్బులు సరిపోకపోయేసరికి మాకు అప్పులైనయ్ అంటున్నారని.. కాబట్టి ఇందిరమ్మ ఇళ్ల బడ్జెట్‌ను పెంచాలని కోరుతున్నా అని కోమటిరెడ్డి పేర్కొన్నారు.

మొదటిపేజీ తరువాయి

## నీళ్లు ఉండి మోటార్లు నడపడం చాతకాని ముఖ్యమంత్రిని నిన్నే చూస్తున్నా

ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు10

కరువు పీడిత ప్రాంతం నడిగడ్డ, గద్వాల, అలంపూర్ ప్రాంతానికి నీళ్లిచ్చే నెట్టంపాడులో 4 మోటార్లు ఉంటే ఒకటే నడుపుతున్నారన్నారు హరీశ్ రావు . కోయిల్ సాగర్‌లో 3 మోటార్లు ఉంటే ఒక్కటే నడుపుతున్నారు. రెండు మోటార్లు నడిపితేనే కోయిల్ సాగర్ నిండడానికి 3 నెలలు పడుతుంది.. ఇప్పుడు నువ్వు ఒక్కటే మోటార్ నడిపితే అది నిండడానికి 6 నెలలు పడుతుంది. 6 నెలల వరకు జూరాల ప్రాజెక్టులో నీళ్లు ఉంటాయా..? కోయిల్ సాగర్ నిండుతదా అని ప్రశ్నించారు. నీళ్లు ఉండి మోటార్లు నడపలేని చాతకాని ముఖ్యమంత్రిని నిన్నే చూస్తున్నానన్నారు.బీఆర్ఎస్ ఉన్నప్పుడు 2014-15 నుండి 2023-24 వరకు ప్రతి సంవత్సరం వచ్చిన కృష్ణ నది నీళ్లలో 45 శాతం నుండి 30 శాతం ఎత్తామని.. కాంగ్రెస్ ప్రభుత్వం 2024-25లో 28.49 శాతం నీళ్లు ఎత్తారు, 2025-26లో 25 శాతం మాత్రమే ఎత్తారని హరీశ్ రావు తెలిపారు. దీన్ని బట్టి ఎవరు తెలంగాణ ప్రయోజనాలు కాపాడారో అర్థం కావడం లేదు. తెలంగాణ ఏర్పడిన తర్వాత కృష్ణ జలాల్లో అతి తక్కువ సాగు నీరు వాడుకున్నది ఈ మూడు సంవత్సరాలలోనేనన్నారు.

## ఏపీ డీఎస్సీ కుంభకోణంలో తవ్వేకొద్ది అక్రమాలు : వైఎస్ జగన్

అమరావతి :ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు10

ఏపీ కూటమి పాలనలో గత యేడాది నిర్వహించిన డీఎస్సీ-2025 నియమకాల్లో జరిగిన అక్రమాలు తవ్వేకొద్ది మరిన్ని వాస్తవాలు బయటపడు తున్నాయని వైసీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తెలిపారు. తాడేపల్లి కేంద్ర కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.గత కొన్ని రోజులుగా డీఎస్సీ అక్రమాలపై ఎన్నో ప్రశ్నలు,అనుమానాలు వ్యక్తం చేసినా గాని సీఎం చంద్రబాబు , మంత్రి నారా లోకేశ్ నుంచి సమాధానం రావడం లేదని ఆరోపించారు. స్కాం జరిగిందని వ్యక్తులు, సోషల్ మీడియా ఆధారాలతో చూపిస్తే చంద్రబాబుకుకు అమాంతం బీపీ పెరిగిపోతుందని పేర్కొన్నారు.స్పోర్ట్స్ కోటాలో పరీక్ష లేకుండానే 372 మందికి ఉద్యోగాలు కట్టబెట్టారని, అందుకోసం ప్రత్యేక జీవోలు విడుదల చేసి రిక్రూట్ మెంట్ అయ్యాక ఆ జీవోలు మార్చివేశారని ఆరోపించారు. కొడుకు నారా లోకేశ్‌ను కాపాడుకోవాలనే ఆరాటంలో నిరుద్యోగుల జీవితాలతో ఆటలాడుతున్నారని విమర్శించారు. ఇలాంటి స్కామ్‌ల వల్లే కాక్రోచ్ పార్టీలు పుట్టుకొస్తున్నాయని వెల్లడించారు. చంద్రబాబు కుంభకోణాల చరిత్రలో డీఎస్సీ స్కామ్ అనేది ఓ ఆణిముత్యమని ఎద్దేవా చేశారు.



## వరల్డ్‌కప్ చాలా దూరంలో ఉంది.. అప్పుడు చూసుకుందాంలే..!

ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు10

వచ్చే ఏడాది వన్డే ప్రపంచకప్‌లో రోహిత్ శర్మ ఆడడంపై అనిశ్చితికి తెరపడడం లేదు. లార్డ్స్ వన్డేలో శతకంతో మెరిసినా ఈ మాజీ కెప్టెన్‌కు స్క్వాడ్‌లో చోటు దక్కుతుందన్న గ్యారంటీ లేదు. ఇప్పటికిప్పుడు వేటు పడకున్నా.. మెగా ఈవెంట్‌లో హిట్‌మ్యాన్ ఉంటాడా? లేదా? అనే సందేహం మాత్రం అభిమానులను వెంటాడుతోంది. ఈ నేపథ్యంలో తన భవితవ్యం గురించి, వరల్డ్‌కప్ సన్నద్ధత గురించి రోహిత్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. వచ్చే ఏడాది అక్టోబర్‌కు చాలా సమయం ఉందని కూల్‌గా పేర్కొన్నాడీ డాషింగ్ ఓపెనర్.కెరీర్ చరమాంకంలో ఉన్న భారత మాజీ కెప్టెన్ రోహిత్ శర్మ వన్డే వరల్డ్‌కప్ స్క్వాడ్‌లో ఉంటాడా? లేదా? అనేది ఉత్కంఠ రేపుతోంది. 50 ఓవర్ల ఫార్మాట్‌లో మాత్రమే కొనసాగుతున్న రోహిత్ చివరి ప్రపంచకప్ ఆడాలనుకుంటున్నా.. సెలెక్టర్లు మాత్రం భరోసా ఇవ్వడం లేదు. ఈ పరిస్థితుల్లో హిట్‌మ్యాన్ ఏమాత్రం ఆందోళనకు గురవ్వట్లేదు. ప్రపంచకప్ సన్నద్ధత గురించి మాట్లాడిన అతడు వచ్చే ఏడాది అక్టోబర్ చాలా దూరం ఉంది. తొందర ఎందుకు అప్పుడు చూసుకుందాంలే అని తాపీగా చెప్పేశాడు. అంతేకాదు.. 2024లో టీ20 వరల్డ్‌కప్ విజయోత్సవంలో మాదిరిగా వన్డే ప్రపంచకప్ గెలిచాక బస్సు యాత్ర ఉండకపోవచ్చని రోహిత్ అన్నాడు. దాంతో.. తాను భారత స్క్వాడ్‌లో ఉండడం ఖాయమనే నమ్మకంతో ఉన్నాడీ సిక్సర్ల వీరుడు.



## విద్యార్థికి నోటీసులు ఇచ్చిన మెజిస్ట్రేట్‌పై సస్పెన్షన్

న్యూఢిల్లీ: ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు10

జంతర్ మంతర్ వద్ద కాక్రోచ్ జనతా పార్టీ నిర్వహించిన నిరసన(జబ్రీ ౹ాతీశీవర్)లో పాల్గొన్న ఓ సెకండ్ ఇయర్ స్టూడెంట్‌కు గ్రేటర్ నోయిడా మెజిస్ట్రేట్ నోటీసులు జారీ చేసిన విషయం తెలిసిందే. అయితే ఆ మెజిస్ట్రేట్‌ను సస్పెండ్ చేశారు. ఈ విషయాన్ని సొలిసిటర్ జనరల్ ఇవాళ సుప్రీంకోర్టులో పేర్కొన్నారు. గౌతం బుద్ధా యూనివర్సిటీకి చెందిన ఆకాశ్ త్రిపాఠి అనే విద్యార్థి దాఖలు చేసిన రిట్ పిటీషన్‌పై స్పందిస్తూ ప్రభుత్వం ఈ ప్రకటన చేసింది. భారతీయ నాగరిక సురక్షా సంహిత చట్టంలోని సెక్షన్ 130 కింది ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్ ఇచ్చిన ఆదేశాలను ఆ విద్యార్థి సవాల్ చేశాడు. సీజేపీ నిరసనలో పాల్గొన్న విద్యార్థి 5 లక్షల వ్యక్తిగత పూచీ చెల్లించాలని కూడా గ్రేటర్ నోయిడా ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్ ఆదేశించారు. ఈ నేపథ్యంలో ఆ ఆదేశాలను రద్దు చేశారు. సీజేఐ సూర్య కాంత్ నేతృత్వంలోని ధర్మాసనం ముందు సీనియర్ న్యాయవాది పీవీ దినేశ్ వాదిస్తూ.. ఆఫీసర్లకు ఈ కేసులో బలమైన సందేశం వెళ్లాలన్నారు.



## నీళ్లు ఉండి మోటార్లు నడపడం చాతకాని ముఖ్యమంత్రిని నిన్నే చూస్తున్నా: హరీశ్ రావు

ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు10

రేవంత్ రెడ్డి మార్షల్స్‌తో మమ్మల్ని ఎత్తడం కాదు.. మోటార్లు ఆన్ చేసి రైతులకు నీళ్లు ఎత్తు అని మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు సవాల్ విసిరారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. అదే మహబూబ్ నగర్ జిల్లాలో భీమా ప్రాజెక్టులో 3 మోటార్లు ఉంటే ఒక్క మోటార్ మాత్రమే నడుపుతున్నారు. నికర జలాల కేటాయింపులున్న ప్రాజెక్ట్ భీమా. కానీ ఏ జలాల కేటాయింపులు లేని, బేసిన్ లేని వెలిగొండకి మాత్రం చంద్రబాబు నీళ్లు తీసుకుపోతడు.. బేసిన్లు ఉన్న నికర జలాల కేటాయింపులు ఉన్న అన్ని అనుమతులున్న భీమా మోటార్లు ఎందుకు నడపడం లేదు రేవంత్ రెడ్డి.. ఇదేనా నీకు పాలమూరు మీద ఉన్న ప్రేమ అని హరీశ్ రావు అడిగారు.కరువు పీడిత ప్రాంతం నడిగడ్డ, గద్వాల, అలంపూర్ ప్రాంతానికి నీళ్లిచ్చే నెట్టంపాడులో 4 మోటార్లు ఉంటే ఒకటే నడుపుతున్నారన్నారు హరీశ్ రావు . కోయిల్ సాగర్‌లో 3 మోటార్లు ఉంటే ఒక్కటే నడుపుతున్నారు. రెండు మోటార్లు నడిపితేనే కోయిల్ సాగర్ నిండడానికి 3 నెలలు పడుతుంది.. ఇప్పుడు నువ్వు ఒక్కటే మోటార్ నడిపితే అది నిండడానికి 6 నెలలు పడుతుంది. 6 నెలల వరకు జూరాల ప్రాజెక్టులో నీళ్లు ఉంటాయా..? కోయిల్ సాగర్ నిండుతదా అని ప్రశ్నించారు. నీళ్లు ఉండి మోటార్లు నడపలేని చాతకాని ముఖ్యమంత్రిని నిన్నే చూస్తున్నానన్నారు.బీఆర్ఎస్ ఉన్నప్పుడు 2014-15 నుండి 2023-24 వరకు ప్రతి సంవత్సరం వచ్చిన కృష్ణ నది నీళ్లలో 45 శాతం నుండి 30 శాతం ఎత్తామని.. కాంగ్రెస్ ప్రభుత్వం 2024-25లో 28.49 శాతం నీళ్లు ఎత్తారు, 2025-26లో 25 శాతం మాత్రమే ఎత్తారని హరీశ్ రావు తెలిపారు. దీన్ని బట్టి ఎవరు తెలంగాణ ప్రయోజనాలు కాపాడారో అర్థం కావడం లేదు. తెలంగాణ ఏర్పడిన తర్వాత కృష్ణ జలాల్లో అతి తక్కువ సాగు నీరు వాడుకున్నది ఈ మూడు సంవత్సరాలలోనేనన్నారు.




## రీట్వీట్ చేయనందుకు మేనల్లుడిని పార్టీ నుంచి సస్పెండ్ చేసిన మాయావతి.. ఎస్పీలోకి ఆహ్వానించిన అఖిలేష్


ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు10



ఉత్తర ప్రదేశ్ రాజకీయాలు ఆసక్తికరంగా మారుతున్నాయి. తన మేనల్లుడు ఆకాష్ ఆనంద్‌ను బీఎస్పీ నుంచి మరోసారి సస్పెండ్ చేశారు ఆ పార్టీ అధినేత్రి మాయావతి. అది కూడా తన ట్వీట్‌ను రీట్వీట్ చేయనందుకు. ఆకాష్ సస్పెన్షన్ అనంతరం.. అతడిని తన సమాజ్‌వాదీ పార్టీ (ఎస్పీ)లోకి చేరాలని ఆ పార్టీ అధ్యక్షుడు అఖిలేష్ యాదవ్ ఆహ్వానించారు. అది కూడా అఖిలేష్ యాదవ్ గురువారం బహిరంగంగా ఆహ్వానించారు. ఆకాష్ ఆనంద్.. బీఎస్పీ అధినేత్రి మేనల్లుడు. ఆ పార్టీలో జాతీయ ప్రతినిధిగా పని చేశారు.అయితే, ఈ నెల 3న ఆయనను పదవి నుంచి మాయావతి తప్పించారు. అయితే, పార్టీలో సాధారణ కార్యకర్తగా కొనసాగవచ్చని చెప్పారు. అలాగే, ఆకాష్‌కు పార్టీ పదవి కావాలంటే.. ఆయన మామ, రాజ్యసభ మాజీ ఎంపీ అశోక్ సిద్ధార్థ్‌ను రాజకీయాల నుంచి తప్పుకోవాలని సూచించారు. దీంతో తాను రాజకీయ సన్యాసం తీసుకుంటున్నానని, ఇకపై రాజకీయాలకు దూరంగా ఉంటానని అశోక్ సిద్ధార్థ్ ప్రకటించారు. మాయావతి కోరినట్లుగా ఆకాష్ ఆనంద్ మామ రాజకీయాల నుంచి తప్పుకొన్నప్పటికీ.. మేనల్లుడిని పార్టీ నుంచి సస్పెండ్ చేస్తున్నట్లు గురువారం ప్రకటించారు.అయితే, ఆకాష్‌ను పార్టీ నుంచి తొలగించడానికి గల కారణాన్ని కూడా మాయావతి వివరించారు. ఆకాష్ రాజకీయ బాధ్యతలు అప్పగించే విషయంపై మాయావతి ఎక్స్ వేదికగా ప్రకటించారు. అయితే, ఈ ట్వీట్‌ను ఆకాష్ రీట్వీట్ చేయలేదు. తన మంచి కోసం చేసిన ఒక ట్వీట్‌ను ఆకాష్ కనీసం రీట్వీట్ కూడా చేయలేదని, అది అతడి విధేయతను సూచిస్తుందని మాయావతి విమర్శించారు. అలాంటి ఆకాష్‌ను పార్టీ నుంచి సస్పెండ్ చేస్తున్నట్లు తెలిపింది. ఈ నేపథ్యంలో అతడి రాజకీయ భవిష్యత్ విషయంలో అనేక ప్రచారాలు జరుగుతున్నాయి. ఆయన ఎస్పీలో చేరబోతున్నారంటూ ప్రచారం మొదలైంది. ఈ నేపథ్యంలోనే సమాజ్‌వాదీ పార్టీ స్పందించింది.ఆ పార్టీ అధికార ప్రతినిధి అశుతోష్ వర్మ మాట్లాడుతూ ఆకాష్ తమ పార్టీలో చేరుతామంటే ఆహ్వానిస్తామని ప్రకటించారు.

# జెలెన్‌స్కీ విమానంపై డ్రోన్ దాడి..

## తృటిలో తప్పించుకున్నారన్న నార్వే ప్రధాని



ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు10

ఉక్రెయిన్ అధ్యక్షుడు వొలోదిమిర్ జెలెన్‌స్కీపై డ్రోన్ దాడి జరిగింది. ఈ విషయాన్ని నార్వే ప్రధాని జోనార్ గర్ స్టోర్ వెల్లడించారు. జెలెన్‌స్కీ ప్రయాణిస్తున్న విమానంపై డ్రోన్ దాడి జరిగిందని, ఈ దాడి నుంచి ఆయన తృటిలో తప్పించుకున్నారని జోనార్ వివరించారు. నార్వే కింగ్ హరాల్డ్ వి ఇటీవల మరణించారు. ఆయన అంత్యక్రియల కోసం జెలెన్‌స్కీ.. యూరప్ దేశమైన మోల్డోవా నుంచి నార్వే రాజధాని ఓస్లోకు విమానంలో వచ్చారు. అయితే, మంగళవారం సాయంత్రం మోల్డోవా నుంచి ఆయన విమానం బయల్దేరుతుండగా.. ఆ విమానంపై ఒక డ్రోన్ దాడి చేసిందని నార్వే ప్రధాని జోనాస్ తెలిపారు. అయితే, ఈ దాడి నుంచి జెలెన్‌స్కీ తప్పించుకున్నట్లు చెప్పారు. అతడు ప్రస్తుతం ఇలాంటి పరిస్థితుల్లోనే బతుకుతున్నాడని జోనాస్ తెలిపారు. అయితే, జెలెన్‌స్కీ ప్రయాణించిన విమానం, ఆ డ్రోన్ ఎంత దగ్గరగా వచ్చింది వంటి వివరాల్ని ఆయన వెల్లడించలేదు.మోల్డోవా ప్రభుత్వం కూడా ఈ ఘటన జరిగినట్లు తెలిపింది. ఆయన విమానంపై జరిగిన దాడిలో ఉపయోగించింది రష్యా డ్రోన్ అని వివరించింది. ఈ డ్రోన్ దాడి తర్వాత అక్కడి ఎయిర్‌స్పేస్‌ను మోల్డోవా కొంతసేపు మూసేసింది. ఈ ఘటనతో జెలెన్‌స్కీ కూడా అక్కడే ఉండిపోయారు. అయితే, ఈ డ్రోన్‌ను అక్కడి సైన్యం కూల్చేసిన తర్వాత ఆయన విమానం వెళ్లేందుకు అధికారులు అనుమతించారు.

edited, Printed, Published and Owned by: Venkateshwarlu Rapolu # Flat No. 202, Nomula Chambers, E-Seva Road, TRT Seetaphalmandi, Sec'bad-61.Telangana. INDIA. www.trinetnews.com, Email: trinetnews2026@gmail.com (Telangana) Editor: Venkateshwarlu Rapolu, +91 98497 67747,9494184136